# అభివృద్ధి ప్రదాతనుగెలి పించాలి

- మంత్రి నిరంజన్‌రెడ్డి కూతురు తేజశ్విని
- 16, 17వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం



జిల్లాకేంద్రంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మంత్రి కుతూరు తేజశ్విని, బీఆర్ఎస్ నాయకులు



జిల్లాకేంద్రంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా హోటల్‌లో పూరీలు వేస్తున్న తేజశ్విని

వనపర్తి,నవంబర్ 11: నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తున్న అభివృద్ధి ప్రదాతను మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మంత్రి కూతురు తేజశ్విని, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ ఎన్నికల ప్రచారంలో ప్రజలను కోరారు. శనివారం పట్టణంలోని 16, 17వ వార్డుల్లోని పాతకోటలో మంత్రి కూతురు తేజశ్విని, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, పట్టణ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంధం పరంజ్యోతి, కౌన్సిలర్ పద్మశేఖర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంత్రి నిరంజన్‌రెడ్డిని కారుగుర్తుకు ఓటు వెసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా తేజశ్విని మాట్లాడుతూ.. మానాన్న నిరంజన్‌రెడ్డి వనపర్తి అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నాడని, జిల్లాలోని అన్నివర్గాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నాడన్నారు. మొదటి నుంచి కూడా ఆయన పోరాట పటిమ గల నాయకుడన్నారు. వకీలుగా, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడిగా, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా, అనంతరం వనపర్తి ఎమ్మెల్యే, వ్యవసాయశాఖ మంత్రిగా నిరంతరం వనపర్తి అభివృద్ధి కోసం పాటుపడినటువంటి వ్యక్తిని మనందరం మరోసారి గెలిపించుకొని అసెంబ్లీకి పంపించాలన్నారు. గతంలో వెనకబడ్డ వనపర్తిని అతి కొద్ది కాలంలోనే పట్టణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారన్నారు. మరోసారి అవకాశం కల్పిస్తే వనపర్తిని మోడల్ సిటీగా మార్చుతారన్నారు. కార్యక్రమంలో ఎన్నికల సమన్వయ కర్త రాములు యాదవ్, కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, కంచరవి, పుట్టపాకుల మహేశ్, బండారు కృష్ణ, పాకనాటి కృష్ణ, తిరుమల్, గులాం ఖాదర్, తిరుపతియాదవ్, శంకర్, అస్లాం, కుమార్, ఈశ్వరమ్మ, శ్రీను, రమేశ్, నరేందర్, సురేందర్, గోపాల్, వహీద్, మధులత, బీచుపల్లియాదవ్, ముని, సంతోష్‌కుమార్, కేశవులు, డేనియల్, ప్రేమ్, శ్యామ్‌లాల్, ఆరీఫ్, నీలస్వామి, మురళీ, వెంకటస్వామి, రంగస్వామి, ఏకేపాషా, విష్ణు, సునీల్, బాలరాజు, వెంకటేశ్, రఘునాయుడు, బాలు, సలీం, కిట్టు, ఇంతియాజ్, జోహెబ్, బాలరాజు, ఖాదర్ పాల్గొన్నారు.

### జోరుగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

శ్రీరంగాపూర్, నవంబర్ 11: మండలంలోని వెంకటాపూర్‌లో శనివారం బీఆర్ఎస్ కార్యకర్తులు, నాయకులు ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువ నాయకులు వెంకటేశ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మంత్రి నిరంజన్‌రెడ్డి చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధితో కూడిన కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేస్తూ మంత్రి నిరంజన్‌రెడ్డికి ఓటు వేయాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో వెంకటాపూర్ బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

### ఖిల్లాఘణపురం మండలంలో..

ఖిల్లాఘణపురం, నవంబర్ 11: మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకుందామని ప్రజలకు నాయకులు వివరించారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి మంత్రిని గెలిపించాలని కోరారు.



వెంకటాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తులు



వెంకట్రాంపల్లిలో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గోపాల్‌పేటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న సింగిరెడ్డి వాసంతి

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించాలి

- మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి

గోపాల్‌పేట, నవంబర్ 11: సీఎం కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ పార్టీ శ్రేణులు ఎన్నికల ఇంటింటి ప్రచారం చేయాలని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి అన్నారు. శనివారం ఆమె మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఆమెకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్ సర్కార్‌కు అండగా నిలవాలని, వనపర్తి జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న వనపర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి నిరంజన్‌రెడ్డిని ఆశీర్వదించి, మరోమారు భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భార్గవి, ఎంపీపీ సంధ్య, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీటీసీ కేతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాచీన కళలను కాపాడుకుందాం

- డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు హుస్సేన్



వెంకట్రాంపల్లిలో డప్పు శిక్షణ తరగుతులను ప్రారంభిస్తున్న నాయకులు

ఖిల్లాఘణపురం, నవంబర్ 11: ప్రాచీన కళలలను కాపాడుకుందాం.. డప్పు కళాకారులను బతికించుకుందామని డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటపల్లి హుస్సేన్ అన్నారు. శనివారం మండలంలోని వెంకట్రాంపల్లిలో డప్పు కళాకారుల శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉండే డప్పు కళాకారులందరూ ఐక్యతతో ఉండి అంతరించిపోతున్న డప్పు కళ, కళాకారులను బతించుకోవాల్సిన బాధ్యత ప్రతి డప్పు కళాకారుడిపై ఉందన్నారు. ప్రతి డప్పు కళాకారుడిని సంఘంలో చేర్పించి మంచి శిక్షణ ఇవ్వాలని, ప్రతి గ్రామంలో డప్పు శిక్షణను ఇచ్చేలా సంఘం నాయకులు కృషి చేయాలని, శిక్షణలో కొత్తకొత్త డప్పు దరువులను నేర్చుకోవాలని కళాకారులకు సూచించారు. కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం మండలాధ్యక్షుడు అశోక్, ఉపాధ్యక్షుడు కుర్మయ్య, సంఘం నాయకులు ఆంజనేయులు, వెంకట్రాములు , డప్పు కళాకారులు తదితరులు ఉన్నారు.

## తరలిన గిరిజన నాయకులు

ఖిల్లాఘణపురం, నవంబర్ 11: హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన గిరిజన ఆత్మీయ సమ్మేళనానికి మండలం నుంచి బీఆర్ఎస్ గిరిజన నాయకులు తరలివెళ్లారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన ఆత్మీయ సమ్మేళనానికి మండలంలో బీఆర్ఎస్ గిరిజన నాయకులు భారీగా తరలివెళ్లినట్లు గిరిజన నాయకులు తెలిపారు. తరలివెళ్లిన వారిలో వనపర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ గిరిజన నాయకులు ఉన్నారు.



సమ్మేళనానికి తరలివెళ్తున్న బీఆర్ఎస్ గిరిజన నాయకులు

## ప్రతిఓటరూ చైతన్యం కావాలి

- స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రంగవల్లులు

వనపర్తి, నవంబర్ 11: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా సమీకృత భవనం ఆవరణలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి సెక్టార్ అంగన్‌వాడీ టీచర్లు రంగులతో ఓటరు చైతన్య ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్‌వైజర్ జ్యోతి మాట్లాడుతూ.. కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరూ బాధ్యతగా ఈనెల 30వ తేదీన నిర్వహించే ఎన్నికల్లో ఓటును వినియోగించుకోవాలని కోరారు. ఓటుహక్కును వినియోగించుకొని సరైన నాయకుడిని ఎన్నుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రంగవల్లుల కార్యక్రమంతో ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



ఐడీవోసీ ఆవరణంలో ముగ్గులు వేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు




ఓటు అమ్ముకోవద్దు అని వేసిన రంగవల్లి



కలెక్టరేట్ ఆవరణలో ముగ్గులతో అంగన్‌వాడీ టీచర్లు